


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 7, డిసెంబర్ 2024 | పేజీలు: 04


# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

- అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది
- మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం..
- ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 6:

**పట్టణంలోని అంబేద్కర్ యువజన** సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించిన పాలకుర్తి నియోజకవర్గ శాస నసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశ స్విని రెడ్డి మాట్లాడుతూ.. బాబా సాహె బ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే అన్నారు. సామాజిక అసమానతలు రూపుమా పేందుకు తన జీవితాంతం పోరాడా రని తెలిపారు, దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని, అంబేద్కర్ స్ఫూర్తి తోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్ పోరాటం లక్షల మందిలో స్ఫూర్తి నింపిందన్నారు. మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని మిగతా 2లో..





# హెూటళ్లలో పరిశుభ్రత పాటించకుంటే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

2లో..



# పోలీస్ ఆఫీస్‌లో హెూంగార్డు రైజింగ్ డే వేడుకలు

ఎస్పి సుధీర్ రానాద్ కేకన్


నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, డిసెంబర్ 6:

**మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో** హెూంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ పాల్గొని కేక్ కట్ చేసి హెూంగార్డులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. హెూంగార్డులు స్వతంత్ర భారత దేశంలో స్వచ్ఛంద సంస్థగా 1946 మిగతా 2లో..






# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం









(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. ఈ కార్యక్రమంలో తొ ర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగ ళపెల్లి రామచంద్రయ్య దళిత రత్న గుండాల నరసయ్య తొర్రూ ర్ సిఐ కె.జగదీష్, ఎస్సై ఉపేం దర్ తోరూర్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ శాంతి కుమార్ ఏవైసీ జిల్లా కార్యదర్శి రాయిశెట్టి వెంక న్న మాజీ ఎంపిటిసి ఆశయ మాజీ సర్పంచులు పెదగాని కళావతి సోమయ్య మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్ మాదిగ గిరిజన నాయకులు ధరావత్ సోమన్న టౌన్ ప్లానింగ్ ఏయ్ రంజిత్ కుమార్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజా శేఖర్ ఏవైసీ మండల అధ్యక్షుడు రాయిశెట్టి యాకేందర్ పట్టణ అధ్యక్షుడు మంగళపల్లి సుధాకర్ పల్ల నాగరాజు మార్కె ట్ కమిటీ డైరెక్టర్ అచ్చిరెడ్డి వెంకటాచారి జలకం శీను దళిత సంఘం నాయకులు పూర్ణచందర్ క్యూ న్యూస్ రి పోర్టర్ వి.మహేష్ మంగళపల్లి యాకయ్య రమేష్ మైనా ర్టీ నాయకులు ఎండి అమీర్ ఎమ్మార్పీఎస్ నాయకులు నకార కంటి బచ్చలి వెంకన్న ఆంజనే యులు చాగంటి రమేష్ మాల మహానాడు నాయకులు మహేష్ రాకేష్ అనిల్ ఏవైసీ నాయకులు మురళి చంటి చిన్ని ప్రతాప్ త్యాగరాజు అరవపల్లి చిలుక మల్లేష్ ప్రసాద్ యాకయ్య వెంకన్న మంగళపల్లి డిష్ యాకయ్య రమేష్ వెంకటేష్ నరేష్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ కులసంఘ నాయకులు, స్థానిక ప్రజలు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..: ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పాలకుర్తి నియోజకవర్గశాసన సభ్యురాలు ముఖ్య అతిథిగా పాల్గొని యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహి ళలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా, బలోపేతం చేయడానికి,ఈ మహిళా శక్తి క్యాంటీన్లో దోహదపడతాయని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం 150 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తుందన్నారు. గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు జీరో శాతం వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళ అభ్యు న్నతికి తొలి ప్రాధాన్యత నిస్తూ మహాలక్ష్మి, గృహాలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారికతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది.. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఏపీఎం చిలుక సంజీవ రావు మాట్లాడుతు జీవనజ్యోతి మహిళా పొదుపు సంఘం లోని అరుణ జ్యోతి గ్రామ సంఘంవారు కాంటీన్ నిర్వహణకు ముందుకు వచ్చినందున వారికి కేటాయించి 4లక్షల రుణాన్ని మంజూరు చేస్తూ 48నెలలు ఆ గ్రూప్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తా రన్నారు. వినియోగదారులకు, స్వయంగా వండిన పదార్థాలు అందుబాటులో ఉంచాలని, అరుణ జ్యోతి నిర్వాహకులు నాణ్యమైన ఆహారాన్ని హైజనిక్ తినుబండారాలు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, అధికారులు, పద్మావతి, ఉషారాణి, రేణుక, వెంకటయ్య, ఉమారాణి అరుణ జ్యోతి గ్రామ సంఘం భాద్యులు సంధ్య, పద్మ, హైమ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో వాహనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే..

మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన 15 ఆర్థిక సంఘం నిధులతో ఖరీదు చేసిన రెండు ట్రాక్టర్లు, ఒక డోజర్ వాహనాలను శుక్రవారం పాలకుర్తి నియోజక వర్గం శాసనసభ్యురాలు విద్యార్థులుగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 37,94 000/- 34 లక్షల 94 వేల రూపాయలు 15 ఆర్థిక సంఘం నిధులతో ఖరీదు చేసి పట్టణంలో పారిశు ద్య నిర్వాహణ కోసం ఏర్పాటు చేసిన వాహనాలు ప్రజలు సద్వినియోగం చేసుకుని ఇందులోని తడి పొడి చెత్తను వేరువేరుగా మున్సిపల్ వాహనాలకు అందించా లని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యుల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ తెలిపారు.

# పోలీస్ కార్యాలయంలో హెూమ్ గార్డ్ రైసింగ్ డే వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

డిసెంబర్ 6న ఏర్పాటు చేసింది భారత ప్రభుత్వం. కావు న ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన హెూంగార్డు రైజిం గ్ డేగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా హెూంగార్డులు సమయానసారంగా విధులకు హాజరవుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా పనిచే స్తున్నారని తెలిపారు. అన్ని క్లిష్టతరమైన బందోబస్తులు, శాం తి భద్రతల పరిరక్షణలో నిర్వహించే పోలీసుల అన్ని విభా గాల్లో హెూంగార్డుల సైతం తమ వంతు సహకారం అంది స్తున్నారని తెలిపారు. తమకు కేటాయించిన విధులను సక్ర మంగా పాటిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలొ ఏ.ఆర్ డిఎ స్పీ విజయ్ ప్రతాప్, ఆర్ఐ (హెూమ్ గార్డ్) భాస్కర్, ఆర్ఐ (వెల్ఫేర్) నాగేశ్వరావు, హెూమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# హెూటళ్లలో పరిశుభ్రత పాటించకుంటే కఠిన చర్యలు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

హెూటళ్లలో పరిశుభ్రత పాటిం చకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరిం చారు. శుక్రవారం ఎస్పీ గిరిధర్ ఆదే శాల మేరకు ఆహార తనిఖీ అధికారి నీలిమ, సిసిఎస్ పోలీసుల ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలోని నందిని హెూ టల్ సంగీత హెూటల్ శాలిని హెూ టల్ చందు హెూటల్ బాలాజీ హెూ టల్ ఫుడ్ కోర్ట్ శ్రీ దుర్గా హెూటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార నియమాలు సరిగ్గా పాటించని సంగీ త హెూటల్‌కు నోటీసులు జారీ చేశారు. అలాగే మిగతా హెూటళ్లకు హెచ్చరికలు జారీ చేస్తూ మరోసారి ఆహారంలో నాణ్యత లోపం ఏర్పడి నా, పరిశుభ్రత పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు.

# పుణ్యక్షేత్రంలో మాయలేడి అరెస్టు

- బ్లాక్ మెయిల్‌తో మోసానికి పాల్పడిన హెూంగార్డు అనూష



వేములవాడ, (నేటి ఫోకస్‌న్యూస్ బ్యూరో)-డిసెంబర్ 06:

ప్రముఖ పుణ్యక్షేత్రం సన్నిధిలో ఓ మహిళా హెూంగా ర్డుకి లాడిగా మారింది. బ్లాక్ మెయిల్‌తో మోసం చేసింది. వేములవాడ టెంపుల్ రిటైర్డ్ ఉద్యోగి ఆమె వలలో పడి మోసపోయాడు. చివరకు పోలీసులను ఆశ్రయించడంతో కిలాడి హెూంగార్డును అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపిం చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడలో మహిళా హెూంగార్డు అనూష రూటే సపరేటు అన్న ట్లుగా ఉంది. వేములవాడకు వచ్చే భక్తులకు రక్షణగా నిలువా ల్సిన హెూంగార్డు బ్లాక్ మెయిల్ తో మోసాలకు తెరలేపింది. తన భర్త ఆరోగ్యం సరిగా లేదని డబ్బున్న వాళ్ళను వలలో వేసి అందినంత దోచుకునే పనిలో నిమగ్నమయ్యింది. చివరకు వేములవాడ టెంపుల్ రిటైర్డ్ ఉద్యోగి ద్వారకా శేఖర్ మాయ లేడి హెూంగార్డు వలలో పడ్డాడు. తన భర్త ఆరోగ్యం బాగాలేదని శేఖర్ వద్ద 3 లక్షల 50 వేల రూపాయలు అప్పుగా తీసుకుంది మహిళా హెూంగార్డు. ఆరు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పిన ఆ మాయ లేడిని అప్పు డబ్బులు అడిగితే బ్లాక్ మేయిల్ కు పాల్పడింది. శేఖర్ ఫోటోను మార్ఫింగ్ చేసి పెళ్లి పత్రిక తయారు చేసి అతను తనను పెళ్లి చేసుకున్నాడని అసత్య ప్రచారంతో బ్లాక్ మెయిల్ చేస్తూ ఐదు లక్షల రూపాయలు డిమాండ్ చేసింది. అడిగినంత డబ్బు ఇవ్వకుంటే ఫోటోలను పెళ్లి పత్రికను బయటపెడుతానని బెదిరించింది. ఆ పోటోలు బయటకు వస్తే పరువు పోతుందని భయపడిన శేఖర్ ఐదు లక్షల రూపాయలు మాయలేడి హెూంగార్డుకు ముట్టజెప్పాడు. ఇలా అవసరం ఉన్నప్పుడల్లా డబ్బులు డిమాండ్ చేసి అందినకాడికి దండుకునే పనిలో నిమగ్నమైంది. తాజాగా మరో రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెదిరించింది. విసిగిపోయిన శేఖర్ వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# లాభాల బాటలో ఆర్టీసీ.. ఆదాయం 11 కోట్లు

**-రూ.69 లక్షల నుంచి రూ.11 కోట్లకు చేరిన డిపో ఆదాయం.**
**-ఆర్టీసీ ఉద్యోగుల యూనియన్లను రద్దుచేసి ఉన్న ఆస్తులను తెగినమ్మిన చరిత్ర BRS పాలకులది.**
**-ఆర్టీసీ ప్రజా పాలన ఉత్సవాలలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




గత ప్రభుత్వ పాలనలో అంతంత మాత్రమే ఆదాయంతో అవస్థలు ఎదుర్కొన్న ఆర్టీసీ నేడు నేడు కోట్ల రూపాయల ఆదాయంతో ముందుకు దూసుకుపోతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన విజయోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ ఆస్తులను తెగ నమ్మి సొమ్ము చేసుకున్నారు తప్ప ఆర్టీసీ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు. తమ కష్టాలు చెప్పుకునేందుకు కూడా వీలు లేకుండా యూనియన్లను రద్దుచేసి నియంత పాలన కొనసాగించారని దుయ్యబట్టారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలోనే %=జ% కోట్ల రూపాయల లాభాలను గడిస్తోందని అన్నారు. %=జ% లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని నిరుపేద కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి డిపో నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేసేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఈ క్రమంలోనే ఆర్టీసీలో కొత్తగా కొనుగోలు చేసే బస్సులను మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేస్తుందని ఆయన వివరించారు. అదేవిధంగా ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసి సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఎలాంటి సమస్యలు లేకుండా కడుపులో పెట్టి చూసుకునేందుకు నియోజకవర్గంలో నేనున్నానని ఎలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావాల్సిందిగా ఎమ్మెల్యే కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వేణుగోపాల్ వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు జయసుధ మధుగౌడ్, చీర్ల సత్యం సాగర్, విభూది నారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జి. కె . ఆర్కిటెక్చర్ ఇంజనీర్ ఆఫీసును ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట (టౌన్) డిసెంబర్ :6

సదాశివపేట పట్టణంలోని %చీఎ% 65, శ్రీ మణి కంఠ షోరూం ఆపోజిట్ నందు నూతనంగా నిర్మించినటువంటి కర్ణాటి రెడ్డి మేస్త్రి చిన్న కుమారుడైన గణేష్ కుమార్ ఇంటి గృహ నిర్మాణానికి సంబంధించిన బిల్డింగ్ ప్లాన్స్, డిజైనింగ్, స్ట్రక్చర్, ఆర్కిటెక్, ఇంటీరియర్ అండ్ వెలివేషన్ కు సంబంధించిన కోర్సును లండన్లో పరిపూర్ణంగా నేర్చుకొని, ప్రస్తుతం సదాశివపేట పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు తమ యొక్క సేవలను అందించాలన్న లక్ష్యంతో జి. కె ఆర్కిటెక్ ఇంజనీరింగ్ ఆఫీసును స్థాపించారు. ఇట్టి ఆఫీసు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి తన చేతుల మీదుగా ఈ ఆపీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ వీరి పరిజ్ఞానంతో చిన్న స్థలంలోనైనా వీరు సూచించే చక్కటి డిజైన్లతో తమ సొంతింటి కల నెరవేర్చుకోవచ్చని వారు ప్రజలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మద్దికుంట సర్పంచ్ ఆరిఫ్, రాజు, బోడగామ నాగభూషణం, బాంచ సతీష్, తాలెల్మ రాము, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలి

**సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం.**
**హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్జి.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 05:



దేవాలయాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులు కృషి చేయాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్పల్లి లోని శ్రీ సుబ్రమణ్యస్వామి దేవాలయ నూతన పాలకమండలి కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని , కమిటి సభ్యులతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ... ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించే దిశగా, ఆలయ అభివృద్ధి కి కృషి చేయాలని కమిటి సభ్యులకు చెప్పారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన కమిటి ఛైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యులు పద్మజ, రామ్మోహన్, పరమేష్, నర్సింగ్, బాలరాజు, శ్రీనివాస్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎమ్మెల్సీ దయానంద్, ఆలయ అధికారి అండాలు, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో ఘనంగా

# అంబేద్కర్ 68వ వర్ధంతి



**ముఖ్య అతిథిగా హాజరైన కార్పోరేటర్ ముద్దం నరసింహ యాదవ్.**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 06:

భారత రాజ్యాంగం కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో అంబేద్కర్ ఆశయ సాధన వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్ధం నరసింహ యాదవ్ హాజరయ్యారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి, అంబేద్కర్ ఆశయ సాధన వేదిక కన్వీనర్ గడ్డం నర్సింగ్ రావు, కో కన్వీనర్, బిఆర్ఎస్ పార్టీ 119 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, స్థానిక నేతలతో కలిసి ముద్దం నరసింహ యాదవ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందించి, వారికి సమాన అవకాశాలు కల్పించడానికి అంబేద్కర్ ఎంతో శ్రమించారని ఆయన సేవలను కొనియాడారు.

**బిజెపి నేతలు అంబేద్కర్ కు ఘన నివాళులు.**

ఓల్డ్ బోయిన్ పల్లిలో అంబేద్కర్ ఆశయ సాధన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు, కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, విగ్రస్థాపన కమిటీ, స్థానిక బిజెపి పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన వేదిక కన్వీనర్ గడ్డం నర్సింగ్ రావు, కో కన్వీనర్, 119 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, నేతలు నాయకులు కర్రె జంగయ్య, ఇర్ఫాన్ భాయ్, హరినాథ్, సయ్యద్ ఇజాజ్, గుండోళ్ళ జగదీష్ బాబు, పప్పు పటేల్ సంతోష్ గౌడ్, మిరాజ్ భాయ్, మట్టి శ్రీనివాస్, లలిత, దేవి పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 06




ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలని టీటీఐఎఫ్ ప్రతినిధులు కోరారు. తెలంగాణ తల్లి అయిలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యకు వినతి పత్రం సమర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర భావితరాలకు తెలిసేలా సీబీఎస్ఈ, కేంద్ర సిలబస్ లో చేర్చాలని, ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆర్థికంగా చిట్యాల ఐలమ్మ వారసులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఇద్దరు ఎంపీలు కలిగిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న దీపాంకర్ భట్టాచార్య ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టే అంశం, ఇతర అంశాలను పార్టీ ఎంపీల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఫౌండేషన్ ప్రతినిధుల డిమాండ్లపై చర్చించారు. ఫౌండేషన్ వెల్లిబుచ్చినవి సమంజసమైన డిమాండ్లని, ఐలమ్మ చరిత్రను జాతీయస్థాయిలో ప్రాచుర్యం కల్పించేందుకు లిబరేషన్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన ప్రజా సంఘాలు



**నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు మాగి ముఖేష్:**

రావినూతల గ్రామ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు గుగులోతు.పంతులు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు దొండపాటి .నాగేశ్వరరావు, కిలారు. సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నేటికి లౌకిక ప్రజాస్వామ్య రక్షణకై సమాన హక్కుల పరిరక్షణకై ఒక దిక్సూచిలా సమస్త మానవాళికి ఉపయోగపడుతుందని.రాజ్యాంగాన్ని తూట్లు పొడవాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా అట్టి వారిని తిరస్కరించాలని కోరారు. సమ సమాజ స్థాపన నవ సమాజ నిర్మాణానికై కంకణ బద్దులు కావడమే అంబేద్కర్ కు ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గూగుల్ పంతులు మాజీ వైఎస్ సర్పంచ్ గండు సైదులు సొసైటీ మెంబర్ కొంగర .భూషయ్య, రైతు సంఘం నాయకులు దొండపాటి సత్యనారాయణ జోయినబోయిన .గురవయ్య, గౌర్రె కాపరుల సంఘం నాయకులు మంద వీరభద్రం, గీత కార్మిక సంఘం నాయకులు మరిదు నారాయణ మరిదు. పుల్లయ్య, టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ, మాజీ సర్పంచ్ షేక్. వజీర్, గిరిజన సంఘం నాయకులు లావురి వెంకటేశ్వర్లు, ధరావత్ నరేష్,ఆవాజ్ నాయకులు నన్నేసాహెబ్, అఫ్జల్ కెయుపిఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ తాళ్లూరి. బాబు, డివైఎఫ్ఐ నాయకులు మచ్చా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లైఫ్ క్లినిక్ & డయాగ్నొస్టిక్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు



### -రిబ్బన్ కట్ చేసి న్యూ లైఫ్ క్లినిక్ & డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన డా.కోట రాంబాబు

**నేటి ఫోకస్ న్యూస్,మధిర మాగి ముఖేష్:**

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం తిరుమాలయపాలెం గ్రామంలో న్యూ లైఫ్ క్లినిక్ %డ% డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రాజేష్ ను తన ఛాంబర్ లో శుభాకాంక్షలు తెలియజేసి వారి దంపతులను ఆశీర్వదించి ఉన్నత స్థాయికి ఎదగాలని డా.కోట రాంబాబు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, కర్నాటి రాజేంద్రప్రసాద్, కొమ్ము శ్రీనివాస్, గద్దల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) డిసెంబర్ 6**

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా చేత బట్టిన చైతన్యశీలి...ఆత్మ విశ్వాసమే విజయమని నమ్మిన ధీశాలి...అహరహం దేశం కోసమే జీవించిన త్యాగి...ప్రజల్లో సమతను, మమతను కాంక్షించిన కర్మ యోగి..బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన భ్రాత, రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాతడా బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్య తిథి సందర్భంగా ఆ మహానుభావుడికి వినమ్ర నివాళి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బలరాం జగదీష్ రమేష్ చందు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 06**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిమన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనగారిన ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు ఆయన మనకు అందించిన రాజ్యాంగం ద్వారా మన హక్కులను కాపాడుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ఉపేందర్, నాగరాజు కృష్ణ,బాలాజీ రాజు, ప్రశాంత్, వెంకటేష్ యాకూబ్ మధు అనిల్ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలి

### కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్.

**ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ డిసెంబర్ 05:**



యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ అన్నారు. యూత్ కాంగ్రెస్ కు జరిగిన ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎండి సలీం, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఆరిఫ్, సెక్రటరీగా కృష్ణ లు ఎన్నికయ్యారు. శుక్రవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. తమ ఎన్నికలు జరిగిన తీరును బండి రమేష్ కు వివరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతం కోసం, పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని తెలిపారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పదవులు పొందటమే కాదు, పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 06**



దేవరుప్పల మండలానికి చెందిన.. అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన అంబులెన్స్ సేవలను జెండా ఊపి ప్రారంభించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమా%శీ%డ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసరించారు, మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు,పేద ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది అని,ఆపద సమయంలో ఈ అంబులెన్స్ దోహదపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లా శ్రీరాం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వైద్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) డిసెంబర్ 6**



సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంఠ పురము ఆలయ ప్రాంగణంలో బోయిని చంద్రశేఖర్ గురు స్వామి (కౌన్సిలర్ ) ఏర్పాటు చేసిన 18 వ మహా పడి పూజా సందర్భంగా పులిమామిడి రాజును ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పులిమామిడి రాజు తన అనుచర గళంతో శ్రీ అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి బోయిని చంద్రశేఖర్ గురుస్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి పూజా కార్యక్రమంలో కొత్లాపూర్ శ్రీనివాస్, తిర్మల్, జనార్ధన్, రాకేష్, పవన్, రామ కృష్ణ, తాలెల్మ రాము, సోమ శంకర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.